o. M. 3152

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4
సంచిక 19

నెల్లూరు - 19-7-35 - శుక్రవారము

సం॥ చందా 4-0-0.

## తెలుగు వాఙ్మయము

భా షా పో ష ణ ము.

దేశభాషలందు తెలుగు లెస్సయని పేరుగాంచిన ఆంధ్ర భాషకు నేడువచ్చిన కడగండ్లు దుఃఖభాజనములు. చక్రవర్తులచేత ముద్దుబిడ్డయై, కృష్ణరాయల స్వహస్తములమున దివ్యాలంకార భూషితయై, యశోచంద్రికల విరాజిల్లుచుండిన ఆంధ్రభాషయొక్క నేటిపోకడల నించుక విచారించి చవో వప్రమునదని ఎవరనగలరు? తన చవో మాధుర్యముచేతను, తన తన్నమర్య మూలమునను, విశాలశబ్దమూలాదిశేషము చేతను, లలితపదజాల సౌష్టవము వలనను, ఇతర దేశభాషలకన్న తెనుగునకు ఎక్కువ గౌరవముగలదు. ప్రాచ్య ఇటాలియా భాషయని పాశ్చాత్య లీభాషంగొని యాడుట కిద్దియే కారణంబులై యుండవోపు. కవిసార్వభౌములు, కవిబ్రహ్మలు, కవికోకిలములు, భక్తాగ్రేసరులగు కవిభూషణులు తెలుగుభాషను సేవించి, యశోచంద్రికా డోలికలం దోలలాడించి చరితార్థులైరి. సంస్కృతమును తెలుగు మాతృకగ్రహించిన విషయము నిర్వివాదము. కవితార్థరచనయందును, రచనా విధానమునను, శబ్దార్థాలంకారములందును, ఛందోబంధ రచనా రహస్యములందును, వచనరచనాదు లందును, వేయేల, సంస్కృత భాషాలక్షణ లక్ష్యములన్నింటిని అలంకరించి, తెలుగు భాషాయోషను కలిపుంగవులు తమ తెలివి తేటలచేత మెఱుగు పెట్టి సేవించినారు. ఆంధ్రభూమి నేలిన కర్ణాట ప్రభువులేమి, అరవరాజులేమి, ముసల్మాన్ నవాబులేమి, తెలుగు తల్లిని సేవించినవారేనని చరిత్ర వారిని కొనియాడుచున్నది.

తీరనిముప్పు

నేడీ యుత్తమ భాషామతల్లి కితర భారతీయ భాషలవలెనే అన్యప్రభుత్వమున ముప్పువాటిల్లినది రాజకీయార్థిక సారస్వత సాంఘిక, మత-సర్వాంగవ విదేశపాలనా దాస్యబంధముల గ్రుంగు భారతావనిని సేవింపుచు, రౌద్రాద్యుటకు? రాజకీయాందోళనము అఖిలభారతీయ సమస్య రూపమున వివిధరాష్ట్ర నాయకులను దట్టిట్టి ఆందోళనము గావించుచున్నారు. ఆదేవిధముగ ఆర్థిక సమస్యలను చర్చించి సాధించుచుందురు. సారస్వత విషయము విచారకరమైనది. ఆంగ్లభాషా మూలమున పాలనా సౌకర్యముల కొరకు విద్యా ప్రారంభమున గరపబడుటకు నిశ్చయింపబడినది. క్రమముగా, రాజనీతి క్రింది కేమారినది. భారతీయ

Good
--Printing

Need not cost more than Bad
—often the latter costs more.

So Whey not go in for
GOOD PRINTING
the sort that breathes
Energy, Excellence,
Efficiency — — — — —

*— The Sort That's Done by:*

THE ZAMIN RYOT PRESS,
GANDHI CHOWK, NELLORE.

విద్యార్థులకు విదేశ భాషయేగాక, విదేశచరిత్ర, విదేశవైద్యము, నాగరికత మొదలగు రాజకీయార్థిక సౌకర్య సంవిధానములు ప్రవేశపెట్టబడినవి. గాన ఆంధ్రభాషాపోషణ లేదుగదా! భాషయే నిరసింపబడినది.

ఇక నాంధ్రము గతియేమి? స్వరాజ్యాందోళనమునకుతోడు స్వభాషాభిమానమును తలయెత్తినది నిజమే. రాజకీయములందు పక్ష భేదములుండు విధముననే, భాషయందుండుట పరిహాసమాత్రమైనను, ఉన్నందుకు వగవవలయును గదా!

ఫలితమేమి?

విశ్వ విద్యాలయములందు ఆంధ్రభాషాధ్యయనమునకు ప్రాముఖ్యత యొసగబడుచున్నను, ఆదర్శములు ఆంధ్రములుగాక, అన్య దేశీయములగుట విచారకరము. దేశీయ వాతావరణమున పెరిగి, ఆంధ్ర మాతృస్తన్యములం గ్రోలిన కదా, ఆంధ్ర వ్యక్తిత్వము లభ్యపడగలదు? విమర్శనలకు గడంగిన ఆంగ్లవాఙ్మయ విమర్శకులే ఆదర్శకులు చరిత్రలుగాని, విజ్ఞాన గ్రంథములుగాని, రచింపబూనినచో పాశ్చాత్యానుకరణ మేగతి. కవిత్వముగాని, వచన రచనలుగాని, నవలలుగాని, వ్యాసములుగాని, నాటకములుగాని, ఆంగ్ల మాతృకలుగా పరిణమించుట విధి వశమైయున్న వలయును అదిమొదలు యాంధ్రమునకు స్వతంత్ర జీవనము గానరామి మన దురదృష్టమే కావలయు. అందువలన ఆంధ్రవ్యాకరణ పఠనము నిరసింపబడినది. పదజాల విలోకనము సంకుచితము గాబడినది. భాషాపరిశ్రమ నిర్లక్ష్యము చేయబడినది. నియమబద్ధమైన భాషానిర్ణయము స్వప్న తుల్యమైనది. గ్రాంథికమైనను, గ్రామ్యమైనను, మాండలికమైనను, అలాక్షణికమైనను, అశ్లీలమైనను, వ్యాకరణబద్ధమైనను

కాకున్నను, జనాదరణ మగుచున్నది. ఆంధ్రభాషాధ్యయనా కుతూహలురగు యువకులకు ఆంధ్రవార్తాపత్రికలు ఆదర్శము లగుచున్నవిగాని, పత్రికల పోకడలు బహువిధంగులు. ఒకేపత్రిక సకలవిధముల భాషలకును శరణమొసగుచూ, పాఠకులకు మార్గదర్శక మగుటకు బదులు దురవగాహమగు చున్నది.

విశ్వవిద్యాలయ విధానమున నారితేరిన విద్యావంతులు విధాన లోపములను శీర్షించుకొని వక్రదృక్కోణములో దేశమును తిలకించుట పరిపాటి అయినది. దేశీయ సారస్వతము చరిత్రము, సంఘనిర్మాణము, వారికి వెంటుక కివ్వదుట చిత్రముగాదు. విత్తనకితి నేగదా ఫలితము గలుగగలదు. ఉత్తమ కవిత్వముగాని, గ్రంథ రచనముగాని, తెలుగునగాన రామికి మూలకారణ మియ్యదియే, స్వతంత్ర భావములులేని గ్రంథము లుత్తమ తరగతిచెట్లు గ్రాలగలవు? నీతి నియమములుగల భాషయు, ఆదర్శప్రాయమగు సంఘమును, ఉపాంగజాలు చరిత్రయు, ఉత్సాహమును పురికొల్పు కేంద్రమును, లేనివాడు, ఏదేశమైన నభ్యున్నతికి రాగలదా! మరి ఆంధ్రుల విషయము మరింత విచారకరమైనది. ఆంధ్ర దేశాభ్యున్నతికిం గడంగు నుత్సాహవంతుల సంఖ్య బహుస్వల్పము. వారి సంకల్పము బహుసరళము. అఖిల భారతాభ్యుదయము అవసరమేనను కొందము, ఇంటగెల్చిగదా రచ్చ కెక్కవలయు. ఆంధ్రావని సర్వథమున నడుపజాలక నియుగు పువాదులను వేయలేక, ఉట్టికెక్కలేకున్న స్వర్గమున కెక్కగల్గునో?

ఛాందసమువారు దేశభాషలపట్ల నేర్పక్తి అభిప్రాయమును స్పష్టీకరించుట లేదు. దేశీయ ప్రతి నిధుల అభిప్రాయముల కనుకూలముగ నిటీవల వర్తించుట గనుచున్నాము. ప్రజాప్రతినిధులు ఆంధ్రభాషా పోషణమును విధిగ గమనించుట అత్యవసరము. విదేశ భాషదాస్యమును యువకుల హృదయములనుండి విదల్చి ప్రోలుటకు గడంగుట ప్రథమకర్తవ్యము. దేశభాషా మూలమున భాషాపోషణము గావించుటయే భాషా సౌష్టవము నొనర్పగలదు. శిక్షకులయప్పుడే చిగురింపగలదు.

భాషా నియమములగు ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు వారు నిర్బంధముగ పాటింపవలయును తద్వారా కొత్త గ్రంథ పరిచయమునకు నిరంతర నిరుత్సాహమును గల్పింపవలయును. ఉత్తమ గ్రంథరాజములనే పఠనీయ గ్రంథములుగ నిర్ణయించవలయును రచయితల సంఖ్యకన్న రచనాసామర్థ్యము, వస్తువైవిధ్యములని గ్రహించుట అత్యవసరము. ముద్రిణా శాసనమును దేశసేవా నిరతులపయిం బ్రవేశపెట్టక, విచ్చలవిడి పెరుగుచుండు నిరుపయోగ వాఙ్మయ నిర్మూలనమునకు ప్రయోగింపబడిన ముద్రిణా శాసన ప్రయోజనము సార్థకము గాగలదు. P. S. R.

## జి. జాషువాగారి "స్వప్న కథ"

చౌదరి—శాస్త్రి వివాదములు.

శ్రీయుత జాషువాకవి ఆంధ్రదేశమునకు చిరపరిచితుండు. శక్తివంతమై, దేశోపయుక్తమై, చిరకళ యుట్టిపడు కవిత చెప్పుటయందు మేటి. ఈనాటి భావకవిత్వ విలాసములతో విసువుచెందుచున్న ఆంధ్రరసజ్ఞులకు జాషువాకవిత మోదము, గూర్చును. కవుల మనుకొని, పిచ్చిపిచ్చి వెర్రి వెంర్రి భావ విలాసములతో పత్రికల కెక్కువారు, చక్కనిదైండు, ముద్దులు మూటగట్టు అచ్చు, రంగు రంగుల ముఖపత్రము, ఫెదర్ వైటు కాగితము, తలక్రింద వేషములు, ఇత్యాది బాహ్యాడంబరములతో పుస్తకము లచ్చువేయించుకొని మూటగట్టుకొని వీధుల దిరుగు భావకవి సహస్రముకంటె జాషువా విరచితమగు నొక్కపద్య మాంధ్రదేశమునకు, సాహిత్యమునకు మెఱుగుబెట్ట జాలును.

ఉభయ భాషాప్రవీణ.

ఇత్యాది బిరుదాంకితులైన వారికి సాధువులని యసాధువులని శుష్కవాదములతో పత్రికలనింపుట పరిపాటియైనది. ఉమ్మల సీతారామమూర్తి చౌదరిగారు "స్వప్న కథానువాద్య ప్రజా

## వెంకటగిరి ఎస్టేటు విషయాలు.

### మార్కాపురం తాలూకా

(ఈతాలూకా కంచెలువిలియాసం దర్బాలో ఈతాలూకాలో వేంచేసియుండు వెంకటేశ్వర స్వాములవారికిన్ని, వారి క్రింది పూజారికిన్ని ప్రజలు భక్తితో పసుపుగుడ్డలతో కట్టి సమర్పించుకొన్న కానుకల జాబితా.)

| | | |
|---|---|---|
| 1. | గోగులపల్లె | రు 20 |
| 2. | మొరవగుంట్ల | ,, 15 |
| 3. | కొత్తపల్లె | ,, 15 |
| 4. | జమ్మలమడుగు | ,, 15 |
| 5. | వంగపాడు | ,, 20 |
| 6. | పందువగూడెము | ,, 20 |
| 7. | చింతపూడుగూడెము | ,, 30 |
| 8. | మొటూరివులపాడు | ,, 10 |
| 9. | చిల్కపాడు | ,, 25 |
| 10. | అనుమలకొండ | ,, 10 |
| 11. | వగ్గంపల్లె | ,, 25 |
| 12. | గుమ్మళంపాడు | ,, 20 |
| 13. | గుంటుపల్లె | ,, 50 |
| 14. | ముద్దపాడు | ,, 20 |
| 15. | బల్లిపల్లె | ,, 20 |
| 16. | విజయగోపాలుపురం | ,, 20 |
| 17. | తలకొండపాడు | ,, 15 |
| 18. | బట్టుపల్లె | ,, 20 |
| 19. | చీర్లదిన్నె | ,, 25 |
| 20. | రామాయిపల్లె | ,, 20 |
| 21. | గన్నవరం | ,, 15 |
| 22. | రాళ్లపల్లె | ,, 15 |
| 23. | యిమ్మడిచెర్వు | ,, 15 |
| 24. | కంకణంపాడు | ,, 50 |
| 25. | మొంగళ్లూరు | ,, 50 |
| 26. | కోటతిప్పల | ,, 25 |
| 27. | కొండారెడ్డిపల్లె | ,, 20 |
| 28. | మాపాయిపేట | ,, 15 |
| 29. | చాకిరేల | ,, 50 |
| 30. | తుమ్మగుంట | ,, 20 |
| 31. | గానుగపెంట | ,, 15 |
| 32. | పునుగోడు | ,, 50 |
| 33. | దిరిశవంచ | ,, 40 |
| 34. | పాయకారికంద్రిక | ,, 25 |
| 35. | గోనుశేడు | ,, 12 |
| 36. | కోడిగుడ్లపాడు | ,, 12 |
| 37. | చినయిర్లపాడు | ,, 12 |
| 38. | పేరంగుంటపల్లె | ,, 10 |
| 39. | కేలగొట్ల | ,, 20 |
| 40. | తాళ్లూరు | ,, 25 |
| 41. | మార్కాపురం | ,, 40 |
| 42. | మురుగుమ్మి | ,, 40 |
| 43. | శేరేడుపల్లె | ,, 20 |
| 44. | చేపగుంటపల్లె | ,, 40 |

దరోబస్తు కుల్లు మొత్తం, వెరసి రు 1052.

—ఒకవిలేఖరి.

### విచిత్రతర జ్యోతిషము.

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి, పైము వ్రాయుడు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు. 1. సం॥ ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 3, శ్రీ మేధా అష్ట్రాలాజికల్బ్యురో.

కొత్తగ్రహారం, కాసీ బుగ్గ పోస్టు. (గంజాం).

## మల్లాం తాలూకా జమీన్ రైతుల మహాసభ.

### 26–7–25 మల్లాంలో

అధ్యక్షులు

పశ్చిమ గోదావరి జిల్లా జమీన్ రైతులును, దేశభక్తులునగు

### శ్రీసామవేదం సత్యనారాయణమూర్తిగారు.

ప్రారంభోత్సవము జరుపునది.

దర్శి డివిజన్ జమీన్ రైతు నాయకులగు

### ఇడమకంటి వెంకట్రామిరెడ్డిగారు.

మహాసభ 26 తేది ఉదయం 8 గం॥ నుండి సాయంత్రం 5 గం॥ వరకు జరుగును. విషయ నిర్ణయ సభ 25 తేది సాయంత్రం కూడును.

ఈమహాసభకు రంగనాయకులుగారు, గోపాలరెడ్డిగారు, తిక్కవరపు రామిరెడ్డిగారు ప్రభృతులు విచ్చేయుదురు.

నాయకు లెల్లరు 26 తేది ఉదయము నాయుడుపేట రైలు స్టేషను నుండి కారులలో రైలుజేరి ఉదయం 8 గంలకు మల్లాం చేరెదరు.

రైతు లెల్లరు తప్పక విచ్చేసి ఈతాలూకా రైతుల దుస్థితిని గూర్చి చర్చించి నివారణోపాయము వెదుకవలసియున్నది కావున ప్రతి రైతు రావలెనని ప్రార్థన.

మల్లాం.
15—7—935.

దువ్వూరు బలరామిరెడ్డి,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.
పాదర్తి రామారాఘవరెడ్డి,
దువ్వూరు వెంకురెడ్డి,
కార్యదర్శులు.

మరా:— 24—2—35 తేదిన సభ జరుగునని ప్రకటించబడియుండియు అప్పట్లో మల్లాం ప్రాంతమున కలరా యున్నందున ఆసభను ఆపి తిరుగా యీతేది నిర్ణయించబడినది.

## ఉదయగిరి తాలూకా జమీన్ రైతు మహాసభ

### 28-7-35 దిన గరిమనపెంటలో

అధ్యక్షులు

### బద్దెపూడి వెంకట్నారాయణ రెడ్డిగారు

రంగనాయకులుగారు, గోపాలురెడ్డిగారు, ప్రభృతులువత్తురు,

## ఆత్మకూరుతాలూకా రైతుమహాసభ

### 29-7-35 తేది ఆత్మకూరులో

అధ్యక్షులు

### గద్దె రంగయ్యనాయుడుగారు

సభాప్రారంభోత్సవము జరుపునది

### తిక్కవరపు రామిరెడ్డిగారు

గుండాల పట్టాభిరామిరెడ్డి,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

## నెల్లూరుజిల్లా రైతుసంఘ

### కార్యనిర్వాహక వర్గ సమావేశము.

తే 14-7-1935 ది సాయంత్రం 5 ఘంటలకు కార్యాలయమున శ్రీ పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డి గారి అధ్యక్షతక్రింద జరుపబడినది. పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డి, బెజవాడగోపాలరెడ్డి, బొమ్మా శేషురెడ్డి, గండవరపు హనుమారెడ్డి, గాదుటూరు సుందరరామిరెడ్డి, కె. వి. రాఘవాచార్యులుగార్లు మొదలగు సభ్యులు హాజరైరి.

తీర్మానములు

1. జిల్లాసంఘ అభివృద్ధినిగురించి జిల్లాసహాసభయొక్క తీర్మానమునను సరించి ఉపసంఘమునకు ఫిర్కాలనుండి ప్రతినిధులను చేకూర్చుటకు గాను తీవ్రమైనకృషి జరుపవలసినదిగా తీర్మానించుచున్నారు.

2. రిసెటిల్మెంటు ప్రస్తుతం నిల్పివుంచదమైనది.

3. పిల్లిపెసర మొదలగు పైరులపై పన్నుంపిల్లిపెసరకగైరా। పశువులుమేత, ఎరువు, మొదలగు పైర్లుపెట్టునట్టి పచ్చిఎరువు పైరులపై ఎట్టి పన్నులువిధించుట న్యాయముకాదనియూ, ఈసంఘము యొక్క అభిప్రాయము. ఇందువిషయమై సర్కారువారికి విజ్ఞాపనగావించుటకు వలయు ప్రణాళికను సిద్ధముచేయించవలసినదిగా తీర్మానించదమైనది.

4. రైతుఋణములు రామలింగ చెట్టియార్ బిల్లు అందుకు సంబంధించిన వాజ్ఞ్మయమును తెప్పించేది.

గండవరపు హనుమారెడ్డి,
కార్యదర్శి.

## వెంకటగిరి ఎస్టేటు

### దివాన్‌గారి వాగ్దానములు నెరవేరకుండుట.

అండగుండాల గ్రామంలో రు 3000 లు జూన్ మాసములో యిరసాలు చేసినయెడల కలవేటికాల్వకు బోదకట్లు కట్టించుతామన్ని, 1342 ఫసలీకి సుక్తి రిమీషన్ యిప్పిస్తామన్ని, చెర్వులు రిపేరు చేయించెదనని శ్రీ దివాన్‌గారు చేనిగుంటగ్రామ రైతులకు చెప్పియుండిరి. రైతులు గంపెడాశతో పాత బాకీలతోసహా జూన్ నెలలో రు 6000 లు శిస్తుకట్టిరి. 1344 ఫసలీలో మార్చి జూన్ నెలలలో సంవత్సర శిస్తుకంటే అధనముగా రు 1500 లు పంపినను యింతవరకు వారుచెప్పిన వాగ్దానము వక్కటిన్ని నెరవేర్చలేదు కాలానికి తగినమాటలు చెప్పి శిస్తును గుంజుకొనుట తప్ప రైతుల దుస్థితిని తొలగించుటకు సంస్థానంవారికి, దివాన్‌గారికి సదుద్దేశము లేదని యిందువలన చెప్పకతప్పదు.

చేనిగుంట రైతు.

### దామరపాకం ఫిర్కా కాంగ్రెసు సంఘం

గుండారెడ్డి రంగయ్యరెడ్డి యిట్లువ్రాయుచున్నారు:—

తమయొక్క 12-7-1935 సాయంత్రంలో దామరపాకం ఫిర్కా కాంగ్రెసు సంఘము అతి శీఘ్రకతో వల్లూరు. సుబ్రహ్మణ్యయ్యగారిచేత ప్రారంభోత్సవము అవసరముగ పంపబడినది. ఇంకను యీ సంఘమునకు మెంబర్లు చేర్చుచున్నారు. ఇప్పటివరకు చేర్పబడిన సభ్యులు సక్రమముగ సమావేశమై యే కార్యక్రమము నవలంబించలేదు.

## ఆడవాళ్లపట్నం

——(०)——

ఇంగ్లాండులో రోజురోజుకు చిత్ర విచిత్రములైన మార్పులు వస్తున్నాయి. నిర్వ్యాపార సమస్య నెదుర్కోడానికి, క్రొత్తక్రొత్త ఉపాయాలను కనిపెట్టుతున్నారు. ముఖ్యంగా బాలికలకు తగిన పనిపాటలు లేకపోడంచేత, తలిదండ్రులు వారిని పోషించడం కష్టంగా ఉన్నది. ముఖ్యంగా, కుటుంబాలు పోషించలేని యువతులకోసం, లండనుకు ఇరవైమైళ్ళ దూరంలో స్లౌ—వింగ్టను అనే రెండు గ్రామాలు తయారైనాయి. యీ రెండు గ్రామాలమధ్య ఒకమైలు ఖాళీస్థలం ఉండడంచేత, విడిరెండుగాని, లేకపోతే ఒకటే పట్నం అనిచెప్పవచ్చు.

యీ స్లౌ—వింగ్టను క్రొత్తగ నిర్మింపబడ్డది. లండనుకు 20 మైళ్ళలో ఇంతపట్నం క్రొత్తగ తయారైందని చాల మందికి తెలియదు. ఇది క్రొత్తది కావడంవల్ల, ఇక్కడ ఉండేవారు ఒక ప్రాంతములు కారు, అందరూ వలస వచ్చినజనమే వేల్సునుండి వచ్చారు. స్కాట్లాండునుండి వచ్చారు, ఫ్రాన్సు, స్విడ్జరులాండు, స్వీడెను, జర్మనీ మొదలగు దేశాలనుండికూడ వచ్చిన స్త్రీజనం ఉన్నారు.

ఇక్కడ ఉన్నవన్నీ చిన్నచిన్న ఫ్యాక్టరీలు. అద్భుతములైన యంత్రాలు. ఏమనిషీ తన తల నుపయోగించ నక్కరలేదు. ఆయంత్రాలదగ్గర నిలుచుంటేచాలు, ఆలోచనభాగంకూడా అవే చేసికొని పోతాయి. యీ ఫ్యాక్టరీలలో పని చేసేవారి కిచ్చుటకుండే జనమంతా. వాళ్ళదేశాల్లో ఇష్ట్యా, సంబంధాలూ వదులుకొని, రాక్యతముగా ఇక్కడఉండడానికే వచ్చేరారు. అంతా క్రొత్తపరిస్థితులు, క్రొత్తఏర్పాట్లు. పదేళ్ళక్రిందట పదివేల జనముండేవారు. ఇప్పుడు జనాభా 36,000 ల వరకు పెరిగింది. దీన్నిబట్టే తెలుసుకోవచ్చు ఎంతమంది జనం ఇక్కడి ఫాకర్యాలకోసరం వస్తున్నది.

ఇక్కడ తయారయేవి ఒకరకంవస్తువులుకాదు సామాన్యంగా ప్రతియింటా యీకాలంలో ఉండే వస్తువులన్నీ ఇక్కడ తయారగుతున్నాయి. తువరంచేసుకొనే క్రేన్లు, జ్వరానికి పుచ్చుకొనే ఆస్పిరినుబిళ్ళలు, రొట్టెమీద రాసుకొనే జాములు, పండ్లరసాలు' రంగులు, జరీలు, ఎలెక్ట్రిక్కు బల్బులు, మందులు, మోటార్లు-ఇవి యివియేమిటి, వ్యాపారకాల వస్తువులు ఇలాఫ్యాక్టరీలలో యంత్రాలమీద తయారగుతున్నాయి. ఎక్కడచూచినా సిమెంటు కాంక్రీటురోడ్లు. ఎక్కడా దుమ్ముగాని, దుమారంగాని ఉండదు ఒకకాగితం ముక్కకూడా రోడ్లమీద గనబడదు కడిగిన నడవాలవలె రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంటాయి. విశాలములయిన వీధులు.

బాలికలకోసం కట్టినమ్యాకళ్లు చాలాచిత్రంగా ఉంటాయి. ఒక్కభాషకాదు అబాలికలు మాట్లాడేది. వెల్షుభాష కొందరు, జర్మనుభాషకొందరు, ఫ్రెంచిభాష కొందరు మాట్లాడుతూంటే, యీూరపంతా ఇక్కడ ప్రదర్శనానికి తేబడ్డదా అన్నట్లుంది.

యీ ఫ్యాక్టరీలలో 25,000 మంది పనివాళ్లుంటారు. అందులో 20,000 మంది ఆడవాళ్లే. అంతా 25 ఏళ్లలోపు తరుణులు. యీ పట్టణంలో 170 కంపెనీలున్నాయి. ఒకొక్కకంపెనీ కొన్నిలక్షలు పౌండ్ల విలువగల వస్తువుల నుత్పత్తి చేస్తుంది. ఒకవన్ను రోజుకు 100 టన్నుల మిఠాయిని తయారుచేస్తున్నదంటే, తెలుస్తుంది యీ పట్టణంలో ఎంతవ్యాపారం జరిగేదీ. పది సంవత్సరములకు పూర్వం యీ ప్రదేశమంతా, పొలాలు, బీళ్లు, పంటభూములు. ఇప్పుడంతా ఫ్యాక్టరీలమయమైపోయింది. ఇంతమంది బాలికలు వాళ్ల యిళ్లను వదిలివేసి, ఇక్కడకు ఎట్లావచ్చారా అని అనిపిస్తుంది. పదివేలమంది దాకా పురుషులున్నా, యీ పట్టణమంతా ఆడ వళ్లయాళ్ళమయలోనే కనబడుతుంది. పలుచటిశరీరం గల పడుచులు— వీధులవెంబడి ముఖముగ నడుస్తూఉంటారు. వాళ్ల ముఖంలో ఒక విచారంగాని, శ్రమగాని ఉన్నట్టు కన్పట్టదు. ఆరోగ్యం రేఖలు దిద్దినట్లుంటుంది వాళ్లముఖాల్లో.

సామాన్యంగా యీ పడుచులకు వారానికి 25 షిల్లింగులు మొదలుకొని 2 పౌండ్లవరకు జీతాలుంటాయి. నెలజీతానికైనా ప్రవేశించవచ్చు. లేకపోతే, ఇంతపనికి ఇంతజీతమని గుత్తతీసుకొనే పద్ధతినైనా అవలంబించవచ్చు. ఇక్కడ ఇంటినౌకర్లు దొరకడం కష్టం. ఇక్కడవుండే పడతులలోకప్పుడు పట్టణాల్లో దాసీపని చేసినవాళ్లే. వాళ్లిప్పుడిక్కడ ఫ్యాక్టరీలలోచేరి స్వతంత్రంగా జీవిస్తున్నారు.

వీళ్లందరకు బసల ఏర్పాట్లున్నాయి. పగలెవరూ బసల్లోఉండరు. అంతా ఫ్యాక్టరీల్లోనే పని చేస్తూ ఉంటారు. కాని వాళ్ల ఆటపాటల కొట్టిలోటూలేదు. చెరనుండి విడిపించబడ్డ వాళ్లవలె, బహుస్వేచ్ఛగా ఉంటారు. ఫ్యాక్టరీపనులు కావడంతోటే, వినోదంగా కాలక్షేపం చేస్తారు. వాళ్లకున్న క్లబ్బులున్నాయి. ఉద్యానవనాలున్నాయి. ప్రతిబాలిక నాట్యం నేర్చుకునే ఉంటుంది వారానికొక్కసారైనా డాన్సుచేయక తప్పదు. మూడు పెన్నీలిస్తే టెన్నీసు ఆడుకోనిస్తారు. రెండు పెన్నీలిస్తే తుపార యంత్రాల క్రింద స్నానాలుచేయనిస్తారు. యీదడానికి సరోవరాలున్నాయి. పాటింగు నేర్చే పాఠశాలలుకూడ కలవు. వీళ్లు డబ్బుదాచుకోడానికి బ్యాంకులు కలవు. ప్రతిఫ్యాక్టరీ మ్యానేజరు దగ్గర దస్తావేజులు వారంవారం వచ్చినవి గుట్టలుగాలది వుంటాయి. ఎక్కడెక్కడ ఉన్నబాలికలో పనులకోసరం యీపట్టణం వస్తామని ప్రార్థిస్తూ ఉత్తరాలు వ్రాసుకొంటారు. పనులుంటేనే కాని, క్రొత్తవాళ్లనెవరినీ పట్టణానికి రానీయరు. (కృ. వ.)

---


## ఎస్టేట్సు లాండు ఆక్టు

1934-వ సంవత్సరపు అన్ని సవరణలున్నూ, ఇనాముల బిల్లున్నూ, చేర్చి, అన్నివివరణములున్నూ, యీ ఆక్టు క్రింది వ్యవహారములకు లిమిటేషకాలు తెలియుగల షెడ్యూల్లు తోటిన్ని తెలుగున వ్రాయబడి చక్కని బైండు చేయబడినది.

ఆర్డరుతో సొమ్ముపంపువారికి పోస్టేజి సహా రు. 1—6—0 లు V. P. గా పంపగోరువారు రు 0-8-0 లు పోస్టు చీట్లు అడ్వాన్సు పంపవలెను.

మేనేజరు:—

తెలుగు లా జర్నలు ఆఫీసు,

నెల్లూరు.



తేది ఎదురుచూడుడు !! జూలైనెలలో తప్పక ప్రదర్శింపబడును తేది ఎదురుచూడుడు !!

# ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

మదులోలుకు క్రొత్తహాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషను వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

## సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ! కథకు కళలు తెచ్చిన నటులు!!

తుంగల చలపతిరావు

యస్. పి. లక్ష్మణస్వామి.

యం. గోపాలరావు.

యస్. కృష్ణమాచారి.

మిస్. డి. కోటిరత్నం

డి. లీలాకుమారి.

డి. వెంకుబాయి.

రంగపున్న చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

మృదుమధురమగు పాటలు! కోకిల గానమును ధిక్కరించు గానము!



నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు!

హాయిగొల్పుపాటలు! అమృతబిందువులవంటి మాటలు!

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor – N. Venkatrama Naidu – Zamin Ryot Press, Gandhi Chowk, Nellore.